06ATP27_06ATP27.qxd 04-10-2024 PM 10:50 Page 1



## సీపీ డ్రైన్ ఏర్పాటు చేసి సమస్యకు శాశ్విత పరిష్కారం చూపుతాం

**- మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్**

ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త



జేసీబీతో కాలువను తవ్విస్తున్న మేజర్ పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్

గుంతకల్లు రోడ్డులోని ప్రైవేటు బస్టాండ్‌లో వర్షపునీరు నిలబడకుండా సీసీ డ్రైన్ ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలను వేయించినా గురువారం కురిసిన ఒక మోస్తారు వర్షానికి బస్టాండ్ ఆవరణంలో నీరు ఎక్కడిక్కడ నిలిచిపోయి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి రాగానే వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి శుక్రవారం క్షేత్రస్థాయికి వెళ్లి అక్కడి పరిస్థితిని సమీక్షించి జేసీబీ సాయంతో తాత్కాలిక డ్రైన్‌ను ఏర్పాటుచేసి వర్షపునీరు సమీపంలో ఆర్‌అండ్‌బీ ప్రధాన సీసీ డ్రైన్‌లోకి వెళ్లేలా ఏర్పాట్లు చేయించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యకు త్వరలోనే సీసీ డ్రైన్ ద్వారా శాశ్విత పరిష్కారం చూపుతామని స్థానిక దుకాణాల యజమానులకు భరోసా ఇచ్చారు. దీంతో దుకాణదారులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని, ఉరగాద్రి చౌడేశ్వరి

ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త





గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని, ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవార్లు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధ విదియ శుక్రవారం అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉరవకొండ పట్టణంలో వెలసిన దుర్గాభవాని, ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు గాయ త్రీ దేవిగా భక్తులకు దర్శనమివ్వగా, మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మిగా, వెలిగొండ గ్రామంలో భగళాముఖి అమ్మవారు మహాలక్ష్మిగా భక్తులు దర్శనమిచ్చారు. అమ్మవార్ల మూలవిరాట్‌లను ప్రత్యేకంగా, శోభాయమానంగా తీర్చిదిద్దారు. అమ్మవార్ల దివ్యమంగళ రూపాన్ని భక్తులు దర్శించుకొని మంత్రముగ్దులయ్యారు. ఆలయ కమిటీలు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టాయి.

## కిరాణి దుకాణంలో చోరీ

**- రూ.4 లక్షలు ఎత్తుకెళ్లిన దొంగలు**

**- మరో దుకాణం, హోటల్‌లో చోరీ యత్నం**

ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త



చోరీ జరిగిన కిరాణి దుకాణం,షట్టరుకు వేసిన తాళాన్ని బద్దలు కొట్టిన దృశ్యం

పట్టణంలోని గవిమఠం ఆవరణంలోగల రామాంజినేయులు అనే వ్యక్తికి చెందిన కిరాణి దుకాణంలో శుక్రవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. దుకాణం షట్టరుకు వేసిన తాళాల్ని బద్దలు కొట్టిన దొంగలు లోపలికి ప్రవేశించి టేబుల్ క్యాష్ బాక్సులో పెట్టిన 4 లక్షల రూపాయల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. దసరా పండుగకు దుకాణంలో సరుకులు కొనగోలుకుగాను చీటీ ఎత్తి 4 లక్షల రూపాయలు తెచ్చి దుకాణంలో పెట్టామన్నారు. ప్రతిరోజూ దుకాణంలో ఎవరో ఒకరు పడుకుంటామని నిన్నటిరోజు వర్షం పడటం దానికితోడు జ్వరం రావడంతో ఎవరూ పడుకోలేదని చెప్పారు. చోరీ జరిగిన విషయాన్ని బాధితుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని కిరాణి దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కాగా చోరీ జరిగిన దుకాణం పక్కనే గల ఒక హోటల్ దానికి పక్కనేగల మరో దుకాణంలోనూ దొంగలు చోరీకు యత్నించినట్లు అక్కడి ఆనవాళ్లను బట్టి తెలుస్తోంది. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కియా పోలీస్ స్టేషన్ ఎస్సైగా రాజేష్

పెనుకొండ, అక్టోబర్ 04 ప్రభాతవార్త:



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై రాజేష్

మండలంలోని కియా పోలీస్ స్టేషన్ ఎస్సైగా రాజేష్ నియమితులయ్యారు. శుక్రవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో పదవిబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం ఫలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు తీసుకుంటానన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

పెనుకొండ, అక్టోబర్ 04 ప్రభాతవార్త:

పట్టణంలో కొత్తపేటలో నివాసముంటున్న విశ్రాంత ఆర్టీసి ఉద్యోగి రఫీక్(65)శుక్రవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాధితునికి గోరంట్లలో వ్యవసాయ భూములు ఉన్నాయి. సంబంధిత భూములు గత కొద్ది కాలంగా వివాదాస్పదంగా ఉంటూ, కోర్టు వ్యవహారాలలో ఉండటంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకు పెనుకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి

అగళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి పర్యటనను విజయవంతం చేయాలని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. ఆర్‌జి హళ్లి పంచాయితీ పరిధిలో పర్యటిస్తారు. ఆర్‌జి హళ్లిలో సచివాలయంను ప్రారంభిస్తారని తెలిపారు. అదే విధంగా మధూడి గ్రామంలో తాగునీటి ఆర్‌డిటి సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 6న అగళి సంత ప్రారంభం

**- సంతం సక్సస్ కావడానికి దుకాణాదారులు సహకరించాలి**

అగళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

కోవిడ్ కారణంగా గత నాలుగేళ్లుగా అగళి సంత నిలిచిపోయింది. సంతను పున:ప్రారంభించడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సర్వం సిద్ధం చేశారు. నీటి సైకర్యంతోపాటు దుకాణాలు నడపడానికి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కార్యదర్శి రంగనాథ్, సర్పంచు లక్ష్మమ్మ హనుమంతరాయప్పలు తెలిపారు. అగళి సంత చాలా పురాతనమైంది. అగళి సంత మార్కెట్‌లో గత 50 ఏళ్లుగా ప్రముఖంగా సంత జరిగేది. ఎద్దులు, మేకలు, గొర్రెల సంతతోపాటు ప్రావిజన్ స్టోర్‌లు, పళ్లు, పూలు, తమలపాకులు, కూరగాయలు, ఆకుకూరలు, హోటళ్లు, మటన్ దుఖాణాలు, చేపల అమ్మకాలు, ఇలా అన్ని రకాల వ్యాపారాలు జరిగేవి. కేవలం కోవిడ్ కారణంగా గత నాలుగేళ్లుగా సంత నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బంది కరంగా మారింది. వారానికి ఒకసారి సంత మార్కెట్‌కు వెళ్లి వివిధ రకాల కూరగాయలు, ఇంటికి కావాల్సిన దినుసులు తీసుకుని వెళ్లే వారు. మేకలు, గొర్రెలు, ఎద్దుల సంతకు ప్రత్యేక ప్రదేశం ఉండేది, వారానికి ఒకసారి మ ఆర్కెట్‌కు వచ్చి పోయిన వారు మళ్లీ వారానికి కుటుంబానికి అవసరమైన వస్తువులను కొనుగోలు చేసే వారు. బట్టల వ్యాపారులు సైతంఈ సంత మార్కెట్‌కు వచ్చే వారు. పంచాయితీ ఆదాయం తగ్గడంతోపాటు ముఖ్యంగా ప్రజలకు ఇబ్బంది కరంగామారింది. ముఖ్యమంగా మహిళలు ఉదయాన్నే చికెన్, సాంబారు తయారు చేయాలంటే తప్పనిసరిగా ప్రతిరోజు మండల కేంద్రంలో ఉన్న ఒకటి రెండు కూరగాయాలకు మాత్రం తప్పనిసరిగా వెళ్లాల్సిన పరిస్థితి అదే మార్కెట్‌లో అయితే.. అంగళ్ల సంఖ్య ఎక్కువగా ఉండి కూరగాయలు, ఆకుకూరలు, వివిధ రకాల దినులు, వక్కలు, పండ్లు కూడా తక్కువ ధరకు దొరకడం జరుగుతుండేదని మహిళలు తెలిపారు. సంత విజయవంతం కావాలంటే సదరు ఆదివారం రోజు పండ్లు, కూరగాయల వ్యాపారులతోపాటు ఇతరాత్ర వ్యాపారులు, అంగళ్ల వారు సదరు రోజు సెలవు ప్రకటించి సంత అభివృద్ధికి తమవంతు సహకారం అందించాల్సిన అవసరం ఉంది. సంత మార్కెట్ ద్వారా వచ్చే ఆదాయంతో పంచాయితీని అభివృద్ధి చేసుకోవచ్చు. ఆదివారం 6న పున:ప్రారంభమయ్యే సంతకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి.

## ధర్మవరంలో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి

**- ఆర్డిఓకి వినతిపత్రం సమర్పించిన సిఐటియు నాయకులు**

ధర్మవరం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



ఆర్డిఓకి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ధర్మవరంలో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని ఆర్డిఓకి వివరిస్తూ ధర్మవరం డివిజన్ ప్రాంతంలో గతంలో లేబర్ ఆఫీస్ ఉండేదని, శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పాటు జరిగిన తర్వాత ఇక్కడున్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసును కొత్తచెరువుకు తరలించడం జరిగిందని, కానీ ధర్మవరం డివిజన్‌కు సంబంధించిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసును కొత్త చెరువులో కాకుండా ధర్మవరం ప్రాంతంలోనే ఏర్పాటు చయోలని గతంలో ఉన్న ఆర్డిఓకి, అదే విధంగా గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్‌కి వివరించడం జరిగిందని, కానీ ఇంత వరకు ఫలితం లేనందున మరల ధర్మవరంలో ఏర్పాటు చేయాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నామని వారు తెలిపారు. ముఖ్యంగా ధర్మవరం ప్రాంతంలో దాదాపు 50 వేలమంది కార్మికులు ఉన్నారని కార్మికులకు అందుబాటులో లేబర్ ఆఫీస్ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. గతంలో ఉన్న లేబర్ ఆఫీస్‌ను ధర్మవరంలో ఏర్పాటు చేసే వరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జెవి.రమణ, సిఐటియు మండల కన్వీనర్ జంగాలపల్లి పెద్దన్న, జిల్లా అధ్యక్షులు సిపిఎం నాయకులు ఎస్‌హెచ్ బాషా, టి.ఆయూబ్‌ఖాన్, ఎల్.ఆదినారాయణ పాల్గొన్నారు.

## మహాలక్ష్మి, దనలక్ష్మి అలంకరణలో పలు దేవాలయాల్లో అమ్మవార్ల దర్శనం..

ధర్మవరం రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మహాలక్ష్మి, ధనలక్ష్మి అలంకరణలో భక్తాదులకు దర్శనమిస్తున్న అమ్మవారు

క్రోదినామ సంవత్సర దసరా శరన్నవరాత్రులలో భాగంగా 2వ రోజు మహాలక్ష్మిదేవి అలంకరణలో దివ్య అనుగ్రహ భక్తాదులకు లభజంచింది. తొగట వీధిలో శ్రీ శాంత కళాచౌదరి మహాలక్ష్మి అలంకరణలో సాలే వీధిలో వెలసి ఉన్న పెద్దమ్మ తల్లి ధనలక్ష్మి దేవి అలంకారంలో గాంధీనగర్‌లో శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో మహాలక్ష్మిదేవి అలంకరణ కొత్త పేటలో గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారి మీనాక్షి అమ్మవారు లక్ష్మిదేవి అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. శివానగర్‌లో గల విజయ చౌడేశ్వరి దేవాలయంలో ధనలక్ష్మి అలంకరణ దుర్గమ్మ తల్లి దేవత మహాలక్ష్మి అలంకరణలో అనుగ్రహం భక్తాదులకు అందించింది.

## తపాలా జిడిఎస్ ఉద్యోగుల సహాయ నిరాకరణ ఉద్యయం

అమరాపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జిడిఎస్ ఉద్యోగులు

హేమావతి సబ్‌పోస్టాఫీస్ పరిధిలోని జిడిఎస్ ఉద్యోగులు రెండవ రోజులుగా హిందూపురం డివిజన్ ఏపి జిడిఎస్ యూనియన్ కార్యదర్శి ఎం.రామాంజి నేయులు, కోశాధికారి నాచేపల్లి హరి, అధ్యక్షులు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ముఖ్యంగా తపాలా ఉన్నతాధికారుల నుండి పని ఒత్తిడిఓ పాటు ఆన్‌లైన్ సేవలపై ఒత్తిడి పెంచుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అదేవిధంగా 8 గంటలు పని చేయించుకుంటూ కేవలం 5 గంటలకే ట్రాకాని అమలు చేస్తూ ఇన్సెంటివ్ రూపంలో జీతభత్యాలు అందిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జిడిఎస్ ఉద్యోగులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తూనే వుంటామని కేంద్ర ప్రభుత్వం తక్షణం జిడిఎస్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని వారు తెలిపారు. నిరసన సందర్భంగా హేమావతి సబ్‌పోస్టాఫీస్ పరిధిలోని జిడిఎస్‌ఉద్యోగులు ప్రభాకర్,వీరలింగప్ప, చంద్రమౌళి, రాకేష్, పాల్గొన్నారు.

## నేడు అన్నా క్యాంటిన్ ప్రారంభించనున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, అక్టోబర్ 04 ప్రభాతవార్త:

పట్టణంలోని రాణిసత్రంలో ఉన్న అన్న క్యాంటిన్‌ను నేడు(శనివారం) మధ్యాహ్నం 12గంటలకు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ ప్రారంభోత్సవానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆదర్శ విద్యాసంస్థలో ఫ్రెషర్స్‌డే

**- హాజరైన కరస్పాండెంట్ పెదరాసు సుబ్రమణ్యం, సిఐ శేఖర్**

గోరంట్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్త




సమావేశంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్

స్థానిక ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఇచ్చిన స్వాగత కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భక్తవత్సలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ పెదరాసు సుబ్రమణ్యం, గోరంట్ల స్టేషన్ సిఐ శేఖర్ ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని జీవితంలో మంచి ఉన్నతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని అప్పుడే మీరు కోరుకున్న ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలియచేశారు. ఈ వయసులో ఇతర ఆలోచనలు చేయకుండా మీ తల్లిదండ్రులు మీపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల విద్యార్థులు సిబ్బంది ముఖ్యఅతిథులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో జునీద్‌బాష, రఘునాథరెడ్డి, నంద, అరవింద్, హరీష్, కవిత, శ్వేత, లక్ష్మి, శాంతి, నౌరిన్, రెజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.



సిఐ శేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## మలేరియా నివారణపై అవగాహన


గుంతకల్లు, అక్టోబర్ 4 ప్రభాతవార్త



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండలంలోని ఎన్.తాండా గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి ఆధ్వర్యంలో మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమ పుట్టకూడదు, దోమ కుట్టకూడదు అన్న నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో దోమలు వ్యాప్తి చెందకుండా స్ప్రేయింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఎంఒటిబులు, ఎఎంఒ సత్యనారాయణ, ఎఎన్ఎం లక్ష్మి, పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన తెలుగుతమ్ముళ్లు



తహశీల్దార్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

గోరంట్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్త

గోరంట్ల మండల తహశీల్దార్‌గా బాధ్య తలు చేపట్టిన మారుప్రసాద్‌ను మండలంలోని కొండాపురం పంచా యతీలోని తెలుగు దేశం పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఆదర్శ రైతు రాగిమేకలపల్లి గంగాధర్‌రెడ్డి, గాజులవాండ్లపల్లి గాజుల వేణుగోపాల్, డీలర్ ఆనంద్, కమ్మువారిపల్లి మాజీ సర్పంచు సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణ, తదితరులు తహశీల్దార్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీమహాలక్ష్మి అలంకారంలో అమ్మవారు

గుత్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం శ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని శ్రీమహాలక్ష్మిదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారిని బంగారు, వెండి ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు గావించారు. అదేవిధంగా కోటలో వెలసిన శ్రీరేణుకా యల్లమ్మ దేవస్థానంలో అమ్మవారిని గాయత్రిదేవిగా అలంకరించారు. శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో సాయినాథున్ని చెర్రీ పండ్లతో అలంకరించారు. గౌతమేశ్వరాలయం, సేవాఘడ్‌లోని సేవాలాల్ మందిరంలో ప్రత్యేక పూజలు గావించారు.

## ఘనంగా అమరవీరుడు హంపన్న వర్ధంతి

గుత్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



హంపన్న సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శుక్రవారం రైల్వే కార్మికుడు, అమర వీరుడు హంపన్న 131వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హంపన్న కమిటీ అధ్యక్షులు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, సిపిఐ కార్యదర్శి రామదాసు, మాజీ సర్పంచు హుసేన్‌పీరా, షఫీ, తదితరులు నివాళులు అర్పించారు. నిరాయుధినిగా వుంటూ ఆంగ్ల సిపాయిల బారి నుండి మహిళ మానప్రాణాలు కాపాడి అమరుడైన హంపన్న త్యాగం మరువలేనిదని నాయకులు పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తి చిహ్నాన్ని ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిలాన్, ప్రసాద్, అంజనప్రసాద్, వరిగడ్డి షెక్షు, శీనా, రఫి, నిజాముద్దిన్, పలువురు రాజకీయ నాయకులు, స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకలు పాల్గొన్నారు.

## రిటైల్ వృత్తి విద్యపై అవగాహన కార్యక్రమం

గుడిబండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త



రిటైల్ వృత్తి విద్యపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష, ట్రైమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రిటైల్ వృత్తి విద్యపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భవిష్యత్తులో ఏయే రంగాలలో రాణించ వచ్చు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఇప్పటి నుంచి భవిష్యత్తును మలుచుకునేందుకు అవసరమైన సలహాలను సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవిందప్ప, ఉపాధ్యాయురాలు సుష్మ, అజహర్, విద్యార్థులు అభి, ఈరేష్, నాగరాజు, నందకిషోర్, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులపై అవగాహన

కనగానపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



స్మార్ట్ స్టోర్స్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రైనర్ గవ్వల మల్లికార్జున

మండల కేంద్రంఓలని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు ఒకేషనల్ ఇంటర్న్‌షిప్ నిర్వహించినట్లు హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు అబ్బాస్ తెలిపారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకురిటైల్ విభాగంలో ట్రైనర్ గవ్వల మల్లికార్జున ఆధ్వర్యంలో తగరకుంటలోని సందీప్ సూపర్ మార్ట్, స్మార్ట్ రిటైల్ స్టోర్, మార్కెట్ ఫ్యాషన్ డిజైనింగ్, ఫ్యాన్సీ స్టోర్, రెడీ మేడ్ స్టోర్‌ను విద్యార్థులతో ట్రైనర్ గవ్వల మల్లికార్జున కలసి ఆ షాపుల్లో సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రైనర్ గవ్వల మల్లికార్జున మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు హై స్కూల్ స్థాయిలోనే విద్యార్థులకు చదువుతోపాటు భవిష్యత్తులో మార్కెటింగ్ రంగంలో రాణించడానికి వీలుగా ప్రభుత్వం అవగాహన కల్పిస్తోందని ఇది విద్యార్థులు చదువుతోపాటు మార్కెటింగ్ విభాగంలో మెలకులు తెలుసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు మార్కెటింగ్ విషయాలు తెలుసుకుంటే వారి జీవితంలో మార్కెటింగ్ రంగంలో కూడా రాణించవచ్చని ఆయన అన్నారు.

## ఎస్సై మల్లికార్జున రెడ్డి బదిలీ

**- సన్మానించిన టిడిపి నాయకులు, పోలీసు సిబ్బంది**

కనగానపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



ఎస్ఐను సన్మానిస్తున్న టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, టిడిపి నాయకులు

కనగానపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జునరెడ్డి బదిలీ అయ్యారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఓబులదేవరచెరువు మండల పోలీస్‌స్టేషన్ ఎస్సైగా మల్లికార్జునరెడ్డి బదిలీ కావడంతో టిడిపి నాయకులు, పోలీస్ సిబ్బంది ఎస్సై మల్లికార్జునరెడ్డిని శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. శాంతి భద్రతల కోసం ఎస్సై మల్లికార్జున రెడ్డి ఎనలేని కృషిచేశారని ఈ సందర్భంగా వారు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ యాతం పోతులయ్య, టిడిపి నాయకులు నెట్టం వెంకటేషులు, వేపకుంట సుధాకర్‌నాయుడు, తూముచెర్ల హరి, ఏఎస్ఐ ఓబులేసు, కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, భాస్కర్, మహ్మద్ ఆరీఫ్, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రిటైల్ వృత్తి విద్యపై అవగాహన కార్యక్రమం

గుడిబండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త



రిటైల్ వృత్తి విద్యపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష, ట్రైమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రిటైల్ వృత్తి విద్యపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భవిష్యత్తులో ఏయే రంగాలలో రాణించ వచ్చు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఇప్పటి నుంచి భవిష్యత్తును మలుచుకునేందుకు అవసరమైన సలహాలను సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు గోవిందప్ప, ఉపాధ్యాయురాలు సుష్మ, అజహర్, విద్యార్థులు అభి, ఈరేష్, నాగరాజు, నందకిషోర్, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పిని కలిసిన పుట్టపర్తి రూరల్ ఎస్సై

పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 04 ప్రభాతవార్త



జిల్లా ఎస్పికి పూల మొక్కను అందిస్తున్న ఎస్సై లింగన్న

పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లింగన్న జిల్లా ఎస్పిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లా ఎస్పి వి,రత్నని,మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.విధులలో అంకితభావంతో పనిచేసి పోలీస్ ప్రతిష్టను పెంచే విధంగా చూడాలని ఎస్పి సూచించారు.అంతకు మునుపు లింగన్న పుట్టపర్తి రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.ఈయన గతంలో కొత్తచెరువు ఎస్ఐగా కొంతకాలం పనిచేశారు.ప్రస్తుతం నల్లచెరువు ఎస్ఐగా విధులు నిర్వహిస్తుండగా పుట్టపర్తి రూరల్ ఎస్సై బదిలీ అవ్వడంతో శుక్రవారం ఉదయం పుట్టపర్తి రూరల్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పితో తన పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రత ఏర్పాట్లు నిర్వహిస్తానని తెలిపారు.

## పుట్టపర్తిలో విద్యుత్ అంతరాయం సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వనతి

పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 04 ప్రభాతవార్త



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి నందు విద్యుత్ అంతరాయం సమస్య ఎక్కవగా ఉండడం వల్ల దాదాపు 144 దేశాల నుంచి వచ్చిన సత్యసాయి భక్తులు విద్యుత్ అంత రాయంతో అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నా రని ఈ సమస్యను పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లాకలెక్టర్ టిఎస్ చేతన్ కు జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మరియు గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మెన్ శంకర్‌నారాయణ తదితర నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఈ సమస్యకు సత్వర పరిష్కరం చూపాలని కలెక్టర్ ను వారు కోరారు.

## నేడు ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సిలచే సౌచాలయంకు భూమిపూజ

అమరాపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి సిద్ధేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సౌచాలయంకు భూమిపూజ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి పాల్గొంటారని టిడిపి మండల కన్వీనర్ గణేష్, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కావునా టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి - సీపీఎం నేతలు

కదిరి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రకటించని ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలని సిపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహాశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు ఉచిత ఇసుకను అందిస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి నాలు గు నెలతల కాలం అవుతున్నా ఇప్పటి వరకు హామీ అమలు కాలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను ఏ విధంగా అమ్ముకుందో కూటమి ప్రబుత్వం అదే తరహాలో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తూ ఉచితం అన్న మాటను అటకెక్కించిందన్నారు. ఇంకోవైపు సూపర్ సిక్స్ పథకాలను ముహుర్తాలు నిర్ణయించడం తప్ప ఆచరణలో అమలు చేయలేదన్నారు. ప్రస్తుతం ఇసుక లభించక భవ నిర్మాణ కార్మికులు పనులు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని, అలాగే చిన్న, మధ్య తరగతి ప్రజలు, ఇంటి నిర్మాణాలను ఆపివేశారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దారు మురళీకృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుబ్బిరెడ్డి, పట్టణ అధ్యక్షులు జివిల్ నరసింహులు, నాయకులు జగన్‌మోహన్, బాబ్‌జాన్, రామ్మోహన్, ముస్తక్, తాజుద్దీన్, తిరుపాల్, శివ, ఆంజినేయులు, రఫి, శాంతిభాయ్‌లు పాల్గొన్నారు.



తహాశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

## మహిళా సంఘ సభ్యులను వేదించడం సరికాదు - అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ ఎదుట మహిళల నిరసన



పోలీస్‌స్టేషన్‌ఎదుట నిరసన చేస్తున్న మహిళా సంఘ సభ్యులు

కదిరి, అక్టోబర్ 4 ప్రభాతవార్త


కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు ఆంజినేయ గ్రామాఖ్య సంఘం సభ్యులు శుక్రవారం కదిరి అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మహిళా సంఘ సభ్యులు మాట్లాడుతూ.. ఆంజినేయ గ్రామాఖ్య సంఘంలో 200 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని ఈ సంఘానికి విఒ లీడర్‌గా షరీఫా కొనసాగుతున్నారు. అయితే ఏపిఎం శారద, సిసి నరసింహులు, ఆమెను వివో లీడర్‌గా తొలగించారని చూస్తున్నారని వాపోయారు. వెంటనే సంబంధించిన బుక్స్ తమకు ఇవ్వాలని ఏపిఎం వేదిస్తున్నట్లు వారు ఆరోపించారు. తమ అందరికీ ప్రస్తుతం కొనసాగుతున్న విఒ లీడర్ షరీఫానే ఉండాలని, ఆమెపై వేదింపులు ఆపాలని వారు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. మహిళలతో అప్‌గ్రేడ్ సిఐ మోహన్ వచారించి తగు చర్యలు తీసుకుంటామని మహిళలకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలోమహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉద్యోగులకు ఘన సన్మానం - పలువురు బాధ్యతల స్వీకరణ

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 4, ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పద్మనాభరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసాచారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ అసిస్టెంట్ పద్మనాభరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసాచారి కదిరి, అమడగూరు ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై ఓడీచెరువుకు వచ్చారు. ఏఓ పూల రెడ్డెప్ప, ఈఓఆర్టీ రాజశేఖర్ ఇద్దరూ తనకల్లు, సీనియర్ అసిస్టెంట్ గజ్జల శ్రీనివాసరెడ్డి పెనుగొండ, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్‌లు కదిరికి బదిలీ అయ్యారు. సుదీర్ఘ కాలం పాటు పనిచేసి ప్రజల మన్ననలు అందుకున్న వారికి ఎంపీపి పర్వీన్‌భాను, సర్పంచ్‌లు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు కలకాలం గుర్తుండిపోతారన్నారు. మీ సేవలను ఈ ప్రాంత వాసులు ఎప్పటికీ మరిచిపోరని, మీరు ఎక్కడికి వెళ్లినా ఇలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించి ఆయుర్ ఆరోగ్యాలతో సుఖంగా ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోవిందు, తొట్లి రంగారెడ్డి, మాకం వెంకటరమణప్ప, రామచంద్రారెడ్డి, జగన్‌మోహన్‌చౌదరి, చిట్వేల్ బాబాఫకృద్దీన్ వైసిపి నాయకులు తుమ్మల షామీర్ బాష, మల్లూరి బయపరెడ్డి, మజీద్, వీరభద్ర, ఎద్దుల రామసుబ్బారెడ్డి, జానీబాష తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ అసిస్టెంట్ పద్మనాభరెడ్డి



బదిలీపై వెళుతున్న ఉద్యోగులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

## డిపివో ఏవోగా ఎస్.నాగరాజు బాధ్యతలు

అనంతపురం, అక్టోబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా పంచాయతీ కార్యాలయం ఏవోగా శుక్రవారం ఎస్.నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. పుట్టపర్తి జిల్లాలో ఇన్‌ఛార్జి ఏవోగా పని చేస్తున్న ఆయన సాధారణ బదిల్లీ భాగంగా అనంతపురం డిపివోకు వచ్చారు. 1994 సంవత్సరంలో తాడిపత్రి జూనియర్ అసిస్టెంట్‌గా పని చేసినా ఆయన పదోన్నతులు పొందుతూ నేడు ఏవోగా బాధ్యతలు చేపట్టారు. ఆయన పని చేసిన ప్రతి చోట ఉన్నతాధికారుల, ప్రజల మనన్ననలను పొందారు. 1994 సంవత్సరంలో తాడపత్రి, అనంతరం పెనుకొండలోని డిఎల్‌పివో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేశారు. 2003 సంవత్సరంలో కూడా ఆయన డిపివో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేశారు. 2008 సంవత్సరంలో పదోన్నతి మీద ధర్మవరంలో, 2015లో అనంతపురం డిపివో కార్యాలయంలోను సీనియర్ అసిస్టెంట్‌గాను పని చేశారు. 2019 సంవత్సరంలో కొన్నాళ్లు ఏవోగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ధర్మవరంలో ఏవోగా పని చేస్తున్న ఆయన పుట్టపర్తిలో డిపివో కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఏవోగా పని చేశారు. అనంతరం సాధారణ బదిలీల్లో భాగంగా శుక్రవారం అనంతపురం జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఏవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీల అభివృద్ధికి తమ వంతుగా పని చేస్తానని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వర్తిస్తానని తెలిపారు.



డిపివో ఏవోగా బాధ్యతలు చేపట్టిన ఎస్.నాగరాజు

## నూతన ఆర్డీఓను కలిసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటి సభ్యులు



ఆర్డీఓను కలిసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటి సభ్యులు

తనకల్లు, అక్టోబర్ 04 ప్రభాతవార్త:

శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలంకు మార్పులు వాండ్లపల్లి చెందిన కదిరి చిరుకూరి గంగులయ్య రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీఓ) నూతనంగా వచ్చిన వెంట సన్యాసిశర్మను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలిపిన తనకల్లు మండలం జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సమస్థ ఛైర్మెన్ చెరుకూరి గుంగులయ్య మరియు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా జనరల్ సెక్రెటరీ కోటకొండ కిష్టప్ప శుబాకాంక్షలు తెలిపిన తర్వాత ఆర్డీఓకి కొన్ని సమస్యల మీద విన్నవించడం జరిగింది. అందులో భాగంగా గుర్రంబైలు గ్రామంలో ఎస్సీ కులమునకు చెందిన గంగులప్ప కుమారుడు కిష్టప్ప ఆర్డీఓకు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు అన్నదమ్ముల భూమి బాగ పరిష్కారం సమస్యను కూడా వివరంగా తెలపడం జరిగింది. ఆర్డీఓ వెంటనే స్పందించి తనకల్లు తహాసీల్దార్‌కి ఈ భూమి పరిష్కార మార్గము చూడవలెనని, అంతిత్వరగా ఆ భూమిని హోల్డ్‌లో పెట్టమని, వీఆర్ఏ వెంకటప్ప జీతం కూడా స్టాప్ చేయమని తెలపడం జరిగింది. ఇంతే కాక కదిరి డివిజన్లో ఎస్సీలు, ఎస్టీలు తండాలు ఎక్కువగా ఉన్నాయని, వీరి సమస్యలు కూడా చాలా ఉన్నాయని, ఈ సమస్యలు తమరి దృష్టికి వచ్చినప్పుడు మంచి మనస్సుతో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణప్ప, లక్ష్మీనారాయణ, ఏ.క్రిస్టప్ప, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఎస్పీని కలిసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటి సభ్యులు



డిఎస్పీని కలిసిన ఎస్సీ, ఎసీన్ట విజిలెన్స్ మనిటింగ్ కమిటి సభ్యులు.

తనకల్లు, అక్టోబర్ 04 ప్రభాతవార్త:

శ్రీ సత్యసాయిజిల్లా తనకల్లు మండలంకు మార్ప్రారువాండ్లపల్లి చెందిన చెరుకూరి గంగులయ్య నూతనంగా వచ్చిన డిఎస్పీని కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలిపిన తనకల్లు మండలం జిల్లా మానవ హక్కుల పంరిరక్షణ సమస్థ ఛైర్మెన్ చెరుకూరి గంగులయ్య మరియు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా జనరల్ సెక్రెటరి కోటకొండ కిష్టప్ప శుభాకాంక్షలు తెలిపారు. కదిరి డిఎస్పికి డివిజన్లో జరిగే సమస్యలపై ఆయనకు కొన్ని విషయాలు తెలియజేశారు. డిఎస్పీ మాట్లాడుతూ సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇంతేగాక కదిరి డివిజన్లో ఎస్సిలు, ఎస్టీలు తండాలు ఎక్కువగా ఉన్నారని, వీరి సమస్యలు కూడా చాలా ఉన్నాయని, ఈ సమస్యలు తమరి దృష్టికి వచ్చినప్పుడు మంచి మనస్సుతో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణప్ప, లక్ష్మీనారాయణ, ఏ.క్రిస్టప్ప, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## గాయిత్రీ దేవి అలంకరణలో శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరీ అమ్మవారు





ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవార్లు

నల్లచెరువు, అక్టోబర్ 04 ప్రభాతవార్త:

నల్లచెరువు మండలంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు శరన్నవరాత్రుల ఉత్సవాల్లో బాగంగా కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక అర్చనలు, అమ్మవారికి పట్టు వస్త్రాలతో పుష్పాభిషేకం, కుంకుమార్చనలు రకాల అభిషేకాలు నిర్వహించి మహా మంగళహారతి నిర్వహించారు. భక్తులకు భక్తిశ్రద్ధల్లో అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం వాసవి అమ్మవారికి ఉభయ దారులు పడచూరి రామలింగయ్య శెట్టి, పడచూరి మురళి కులుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన శ్రీవిజయచౌడేశ్వరిదేవి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

పట్టణంలోని యల్లనూరురోడ్డులో వున్న శ్రీవిజయచౌడేశ్వరిదేవి అమ్మవారు దసరా శరన్నవత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీగాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు హరీష్‌రెడ్డి, కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్, కోశాధికారి హనుమం తరెడ్డి, వాసి శేఖర్, అనంత శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేంద్ర, సాయికిరణ్, అర్చకులు విశ్వ, రామ్నాథ్, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని అలంకరించిన దృశ్యం

## తాడిపత్రిరూరల్ ఎస్ఐగా ధరణిబాబు బాధ్యతల స్వీకరణ

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

తాడిపత్రిరూరల్ ఎస్ఐగా ధరణిబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా తనకల్లు మండల నుండి ఆయన తాడిపత్రిరూరల్ పోలీసుస్టేషన్‌కు బదిలీపై వచ్చారు. గతంలో ఆయన తాడిపత్రి పట్టణ పోలీసుస్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించారు.



బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ధరణిబాబు

## 30వవార్డులో పారిశుద్ధ్య పనులు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

పట్టణంలోని 30వవార్డులో శుక్రవారం పారిశుద్ధ్యకార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వార్డులో తిరుగుతూ నీరు నిల్వ చోట తొలగించడంతో పాటు రోడ్డును శుభ్రం చేసి చెత్తను ఎత్తివేశారు. ఆయా పనులను వార్డు కౌన్సిలర్ మల్లికార్జున, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, శానిటరీ సెక్రటరీ, మేస్త్రీలు దగ్గరుండి పర్యవేక్షించారు. అలాగే ప్లాస్టిక్ వాడకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు.



వార్డులో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న దృశ్యం

## ఎస్ఐని సన్మానించిన సిపిఐ నాయకులు

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

తాడిపత్రిరూరల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ధరణిబాబును సిపిఐ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐని శాలువా, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి నాయకులు ఉమాగౌడ్, రవికుమార్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐని సన్మానిస్తున్న సిపిఐ నాయకులు

## గృహప్రవేశానికి హాజరైన బాణా నాగేశ్వర్‌రెడ్డి



గిఫ్ట్ అందచేస్తున్న బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన మాజీ ఆలయ ఛైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి శుక్రవారం కడప జిల్లా పులివెందుల పట్టణంలో జరిగిన దేవరశెట్టి వారి నూతన గృహ ప్రవేశానికి హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆయన పూజల్లో పాల్గొని విందులో పాల్గొన్నారు. అనంతరం వారికి గిఫ్ట్ అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలి



వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

పుట్లూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని సిపిఎం నాయకులు శుక్రవారం తహాశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సూరి, వెంకటచౌదరి మాట్లాడుతూ ఇసుక ఆన్‌లైన్ విధానం ప్రవేశపెడుతున్నామని ప్రభుత్వం ప్రకటించిందని ప్రభుత్వ ప్రకటనలకు హామీలకు ఆచరణకు పొంతనలేదన్నారు. ధరల్లో తీవ్ర వ్యత్యాసం వుందని ఉచిత ఇసుక అందరికి అందించాలని వారు కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి చూపాలని, నిర్మాణ రంగాన్ని ప్రోత్సాహించాలని వారిపై అధిక భారం లేకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, పెద్దయ్య, కుళ్లాయప్ప, గురుస్వామి, మారుతి, నాగప్పన జయరాజు, భవన కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## పప్పుశనగకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



రైతుల నుండి రిజిస్ట్రేషన్ చేయిస్తున్న దృశ్యం

పుట్లూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త

పప్పుశనగ పంపిణీకి సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను శుక్రవారం ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధికారి కాత్యాయిని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు 822 క్వింటాళ్ల పప్పుశనగకు సంబంధించి 573 మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఎఒ తెలిపారు.

## బళ్లారి గాలి జనార్ధన్‌రెడ్డికి అభిమానులచే ఘన స్వాగతం





బళ్లారికి వచ్చిన గాలి జనార్ధన్‌రెడ్డికి భారీ స్వాగతం పలుకుతున్న అభిమానులు

బళ్లారి, అక్టోబర్04, ప్రభాతవార్త;

అక్రమంగా ఇనుప ఘనుల తవ్వకం, సరిహద్దుల ధ్వంసం, ఇనుప ఖనిజం అక్రమ రవాణా తదితర ఆరోపణలతో సీబీఐచే అరెస్టు అయ్యి గత 13 సంవత్సరాల అనంతరం బళ్లారి నగరానికి సుప్రీంకోర్టు ప్రవేశ నిర్బంధం ఎత్తివేయడంతో గురువారం రాత్రి చేరుకున్న మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డికి అభిమానులు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. 2011 సెప్టెంబర్ 5న సీబీఐ అరెస్టు చేసింది. రెండున్నర సంవత్సరాల అనంతరం బెయిల్ పొంది జైలు నుంచి విడుదలైన సాక్ష్యాలను నాశనం చేయొచ్చన్న తలంపుతో బళ్లారికి వెళ్లకుండా కోర్టు నిర్బంధం విధించింది. ఇప్పుడు ఆ నిషేధాన్ని ఉపసంహరించుకోవడంతో మొదటిసారిగా గాలి జనార్ధన్‌రెడ్డి ఎలాంటి షరతులు లేకుండా బళ్లారికి గాలి జనార్ధన్‌రెడ్డి చేరుకున్నారు. గంగావతి ఎమ్మెల్యేగా ఉన్న ఆయన గురువారం ఉదయం నుంచే అక్కడి వివిధ దేవాలయాలకు భార్య లక్ష్మిఅరుణతో కలిసి సాయంత్రం బళ్లారికి చేరుకోగా అభిమానులు అల్లీపురం మహాదేవ మఠం వద్ద వేల సంఖ్యలో అభిమానులు, జేసీబీ, క్రెయిన్‌ల ద్వారా బృహత్ గజమాలలు వేసి పూలజల్లులు కురిపించి బాణసంచా పేల్చి స్వాగతం పలికారు. మహాదేవతాతమఠంలో పూజలు చేసిన అనంతరం ప్రత్యేక వాహనంలో నగరంలోని సుధాక్రాస్, రేడియోపార్కు, మోతీ సర్కిల్, రాయల్‌సర్కిల్ మీదుగా దుర్గమ్మ గుడికి చేరుకుని విశేష పూజలు చేశారు. దారి పొడుగునా గాలి జనార్ధన్‌రెడ్డిని చూసేందుకు బారులుతీరి ఆయన అభిమానులు, బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు నిలబడి స్వాగతం పలికారు. వివిధ సర్కిళ్లలో ప్రత్యేకశిబిరాలు ఏర్పాటు చేసుకున్న అభిమాన ఘనం డీజేలతో నృత్యాలు చేసుకుంటూ చిందులు వేయడం కనిపించింది. వివిధ కళా బృందాలు మేళతాళాలతో, డోలు వాయిద్యాలతో ఊరేగింపు ప్రదర్శన జరిపాయి. రాత్రి 10;30 గంటల వరకు అభిమానులు జనార్ధన్‌రెడ్డి ఊరేగింపు ప్రదర్శనలో పాల్గొన్నారు. దీనికి ముందు బళ్లారి నగరశివారులో అల్లీపురం మఠం వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడిన గాలి జనార్ధన్‌రెడ్డి నిర్దోషిగా సీబీఐ కేసు నుంచి తాను బయటపడతానని, బళ్లారి అభివృద్ధికి శక్తివంచన లేకుండా శ్రమిస్తానని చెప్పారు. బళ్లారి జిల్లాలో బీజేపీకి ఒక్క గ్రామ పంచాయతీ సభ్యుడు కూడా లేని సమయంలో తాను జిల్లాలో కమలాన్ని విరబూయించినట్లు, బీజేపీకి ప్రజలచే విజయం తెచ్చినట్లు, తిరిగి బళ్లారిలో బీజేపీ పున:వైభవం చూస్తారని చెప్పారు. జనార్ధన్‌రెడ్డి ఊరేగింపు ప్రదర్శన కారణంగా నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించిపోగా, వాహనదారులు ఇక్కట్లకు గురికాగా, ట్రాఫిక్ పోలీసులు నియంత్రణ చేయలేక చేతులెత్తేశారు.

## డిమాండ్లు పరిష్కరించాలంటూ బిసి ఊట కార్మికులచే ప్రతిఘటన



తాలూకా పంచాయతీ కార్యాలయం వద్ద ప్రతిఘటన చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు

బళ్లారి, అక్టోబర్04, ప్రభాతవార్త; తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం కింద పనిచేస్తున్న కార్మికులు తాలూకా పంచాయతీ కార్యాలయం వద్ద ప్రతిఘటన చేపట్టారు. ఏఐయూటీయూసీ ఆధ్వర్యంలో వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంలో ప్రదర్శనకారుల్ని ఉద్దేశించి మాట్లాడిన బిసి ఊట నౌకర్ల సంఘం జిల్లా సలహాదారులు నాగరత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్నం బిసి ఊట యోజన కింద విధుల్లో తీసుకున్న వంట కార్మికులకు కేవలం రూ.3600 మాత్రమే వేతనం చెల్లిస్తుండడం ఘోరమైన అన్యాయమని చెప్పారు. ఈ వేతనం కూడా రెండు, మూడు నెలలకోసారి చెల్లిస్తున్నారని వాపోయారు. ఏప్రిల్, మే నెలల వేతనాలు ఇప్పటివరకు చెల్లించలేదని, గత బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన రూ.1000 పెంపు, ఇప్పటివరకు చెల్లించలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రూ.6 వేలు వేతనంగా చెల్లిస్తారని హామీ ఇచ్చినా నేటివరకు అది కూడా జారీలోకి రాలేదని, అన్ని ప్రభుత్వాలు బిసిఊట కార్మికుల్ని వంచెనకు గురి చేస్తుండడం అన్యాయమని చెప్పారు. ఈ నేపథ్యంలో కార్మికులంతా సంఘటితమై బృహత్ పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రతిఘటనలో తాలూకా కార్యదర్శి గీత, రుద్రమ్మ, లక్ష్మి, విజయలక్ష్మి, శివమ్మ, సుమంగళమ్మ, మల్లమ్మ తదితర వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

